# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 335 | పేజీలు 13 | వెల 4/- | శనివారం 22 నవంబర్ 2025




## ప్రజారోగ్యంలో సంజీవని దేశానికే దిక్సూచి

- గ్రామాలకు చేరే ఆధునిక వైద్యం
- ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలు
- త్వరలో పీపీపీ మోడల్‌తో కొత్త మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తేవాలి
- పేదలకు ఉచిత వైద్య సేవలు
- రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య డేటా పర్యవేక్షణ
- వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

## 3 ఏళ్లల్లో.. 17 లక్షల ఇళ్లు

- ప్రతీ మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు
- ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు
- ప్రజలు సంతోషమే నా సంతోషం: సీఎం
- ఇళ్ల లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి
- నిలిచిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులపై కేంద్రంతో వెంటనే చర్చించండి: సీఎం
- టిడ్కో, గృహనిర్మాణ శాఖపై సమీక్షలో సీఎం



## ప్రతి నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

- ఫార్మర్ యాప్ తో రైతుకు చేరువగా సాంకేతికత
- రైతన్నా- మీకోసం కార్యక్రమంలో నేనూ పాల్గొంటా
- సాగుదారుకి వినియోగదారుకి లాభం కలిగేలా చర్యలు
- వ్యవసాయశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## విద్యార్థులకు మంత్రి లోకేష్ భరోసా



- ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు చర్యలు
- ప్రైవేట్ కళాశాలల ఒత్తిడిపై కఠిన చర్యలు
- రాజకీయరహిత క్యాంపస్‌లు.. రాజకీయ ప్రసంగాలకు పూర్తి నిషేధం
- త్వరలో వర్సిటీల్లో 4,300 అధ్యాపక పోస్టుల భర్తీ
- యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ క్యాంపెయిన్‌లకు ప్రభుత్వ మద్దతు
- విద్యార్థి సమస్యలకు ప్రత్యేక వేదిక ఏర్పాటు
- విద్యార్థి, యువజన సంఘాల నాయకుల సమావేశంలో మంత్రి లోకేష్

## కరువు రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం



- కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు
- కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి
- ఉపాధి పొందడం కాదు.. ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి
- 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

## మహిళా కార్యకర్త ఇంటికి వెళ్లి సర్ ప్రైజ్ చేసిన భువనమ్మ

- కుప్పం పర్యటనలో ఉన్న భువనేశ్వరిని ఇంటికి ఆహ్వానించిన లక్ష్మమ్మ
- కుటుంబసభ్యులను ఆపాయ్యంగా పలకరించి అల్పాహారం తీసుకున్న భువనేశ్వరి

కుప్పం, నవంబర్ 21(ఎల్లో సింగం):



నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ స్థానిక ప్రజలతో మమేకం అవుతున్నారు. మొదటి రోజు శాంతిపురం మండలం చెల్దిగానిపల్లి పర్యటనలో నారా భువనేశ్వరిని కలిసిన లక్ష్మమ్మ అనే బీసీ మహిళ తమ ఇంటికి రావాల్సిందిగా ఆహ్వానించింది. తప్పకుండా వస్తానని హామీ ఇచ్చిన భువనేశ్వరి లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి సర్ ప్రైజ్ చేశారు. తాము ఎంతో ఆరాధించే బాబన్న భార్య భువనమ్మ తమ ఇంటికి రావడంతో లక్ష్మమ్మ కుటుంబసభ్యుల ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. భువనేశ్వరిని సాదరంగా స్వాగతించి చీరను బహుకరించారు. వారి యోగక్షేమాలు కనుక్కుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్పాహారం తీసుకుని శాంతిపురంలోని నివాసానికి బయలుదేరి వెళ్లారు.

# మూడేళ్లల్లో 17 లక్షల ఇళ్లు





- **ప్రతీ మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు**
- **ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు**
- **ప్రజలు సంతోషమే నా సంతోషం: సీఎం చంద్రబాబు**
- **ఇళ్ల లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి**
- **నిలిచిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులపై కేంద్రంతో వెంటనే చర్చించండి: సీఎం**
- **టిడ్కో, గృహనిర్మాణ శాఖపై సమీక్షలో సీఎం**

అమరావతి, నవంబర్ 21(ఎల్లో సింగం): ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తి చేసి... సామూహిక గృహప్రవేశాలు చేయించిన సీఎం చంద్రబాబు నాయుడు రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించు కున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."హసింగ్ ఫర్ ఆల్ అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాం. ఇది ఇక్కడితో ఆగకూడదు... మరింత వేగంగా వెళ్లాలి. ఇప్పటి నుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గృహప్రవేశాలు చేసుకున్నాం. ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తి అవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను" అని సీఎం తెలిపారు.

### ప్రజల తృప్తి చెందితేనే నాకు సంతృప్తి

"ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు... జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా...ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలి.. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలం ఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్దిదారులు చెబితే... వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇక ఉమ్మడి కుటుంబాలను ప్రొత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి. పీఎంఏవై 1.0 హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ. 50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### నరేగా తరహాలో...

"గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014-2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీని వల్ల రూ.920 కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి. ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది. అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం. అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగు బిల్లులను రప్పించేలా కృషి చేయండి" అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో 2014-19 మధ్య 8 లక్షల గృహాలు, 2019-24 మధ్య 5.80 లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారధి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 175 నియోజకవర్గాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

- **ఫార్మర్ యాప్‌తో రైతుకు చేరువగా సాంకేతికత**
- **రైతన్నా- మీకోసం కార్యక్రమంలో నేనూ పాల్గొంటా**
- **సాగుదారుకి వినియోగదారుకి లాభం కలిగేలా చర్యలు**
- **వ్యవసాయశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి, నవంబరు 21(ఎల్లో సింగం): రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆన్ లైన్ లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి 29 తేదీ వరకూ అలాగే డిసెంబరు 3 తేదీన నిర్వహించనున్న రైతన్నా - మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్థ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి చెప్పాలన్నారు. అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీ లాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా వాల్యూ అడిషన్, ఎఫ్ పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రాడెక్టు పర్ఫెక్షన్, ప్యాకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్ధతు ధరలు, పీఎం కిసాన్, ఇన్ పుట్ సబ్సీడీ, రైతు బజార్లు మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్ ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంట సాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు, మార్కెట్ ఇంటెలిజెన్స్ లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్ లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం అన్నారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వా కల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా- మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు.



### అరటికి మార్కెటింగ్ కల్పించండి

అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు అయ్యిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు. దీనిపై స్పందించిన అరటి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని ఆదేశించారు. అలాగే మార్కెటింగ్ కల్పించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులను జల రవాణా, రైలు రవాణాతో పాటు అవసరమైతే ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల పై కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసినా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవటంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తి రైతులు నష్టపోవడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# సంజీవని దేశానికే దిక్సూచి

- గ్రామాలకు చేరే ఆధునిక వైద్యం
- ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలు
- త్వరలో పీపీపీ మోడల్‌తో కొత్త మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తేవాలి
- పేదలకు ఉచిత వైద్య సేవలు
- రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య డేటా పర్యవేక్షణ
- వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, నవంబర్ 21(ఎల్లో సింగం):** మెడికల్ కాలేజీలను పీపీపీ పద్దతిన చేపడుతున్నా... పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్శల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షించారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని..వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి. వాటిని ఆధ్యయనం చేయండి. రోగుల మెరుగైన, నాణ్యమైన సేవలు సులభంగా అందాలి. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఈ వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ చేస్తున్న ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలి. నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రమాణాలు, నిబంధనలు ఉండాలి". అని సీఎం చంద్రబాబు పేర్కోన్నారు.

### దేశానికే దిక్సూచి సంజీవని ప్రాజెక్టు

కుప్పంలో పైలట్ గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి డిజిట్ హెల్త్ రికార్డులు సిద్ధం చేశామని తెలిపారు. 49 వేల మంది రోగులకు సంబంధించిన డేటాను సేకరించామని అధికారులు తెలిపారు. బ్లడ్ ప్రొఫైల్, అనీమియా, కార్డియాక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటీస్ లాంటి వాటిని గుర్తించి డేటా రూపొందించామని వివరించారు. 2026 జనవరి 1 తేదీ నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ఈ సంజీవని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రానికి కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలన్నారు. సంజీవిని ప్రాజెక్టు సమర్థంగా అమలుచేస్తే వైద్యారోగ్యంలో ప్రభుత్వం చేసే వ్యయం గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. టాటా- బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పనిచేస్తున్న ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కావాలని సీఎం ఆకాంక్షించారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రత్యేకంగా నేచురోపతి ఆస్పత్రితో పాటు యోగా కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యురేటివ్ విధానం

రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్సు విధానాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లెయిమ్ లు ఆస్పత్రుల నుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుకు వస్తున్నాయని తద్వారా ఒక నెలకు రూ.330 కోట్ల వ్యయం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో .. ఏ వ్యాధికి ఎంత వ్యయం చేస్తున్నామో విశ్లేషించాలని సిఎం సూచించారు. ప్రత్యేకించి ప్రజారోగ్యంలో ప్రివెంటివ్ , క్యురేటివ్ విధానం ద్వారా వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతో పాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించేందుకు ఓ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ముఖ్యమంత్రి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు వీడియో కాన్ఫరెన్సు ద్వారా వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. సమీక్ష లో వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సౌరబ్ గౌర్, వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు











# విద్యార్థులకు మంత్రి లోకేష్ భరోసా

- ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు చర్యలు
- ప్రైవేట్ కళాశాలల ఒత్తిడిపై కఠిన చర్యలు
- రాజకీయరహిత క్యాంపస్‌లు.. రాజకీయ ప్రసంగాలకు పూర్తి నిషేధం
- త్వరలో వర్సిటీల్లో 4,300 అధ్యాపక పోస్టుల భర్తీ
- సీఈటీ షెడ్యూల్ ముందుగానే విడుదల.. అడ్మిషన్లలో జాప్యం ఉండదు
- యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ క్యాంపెయిన్‌లకు ప్రభుత్వ మద్దతు
- అపార్ ఐడితో బస్ పాస్ జారీ మరింత సులభం
- విద్యార్థి సమస్యలకు ప్రత్యేక వేదిక ఏర్పాటు
- విద్యార్థి, యువజన సంఘాల నాయకుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



**అమరావతి, నవంబర్ 21(ఎల్లో సింగం):** రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ తో విద్యార్థి, యువజన సంఘాల జెఏసి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని విద్యార్థి, యువజన సంఘ నాయకులు మంత్రి లోకేష్ కు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థి సంఘ నాయకులకు ఆయా విద్యాసంస్థల పనివేళలు పూర్తయిన తర్వాత రాజకీయేతర సమస్యలపై చెప్పుకోవడానికి ప్రత్యేక వేదికపై అవకాశమిస్తామని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని, ఈ విషయంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడితెస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్  బకాయిలు సుమారు రూ.4,200 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టిందని, ఆ సొమ్మును కూడా ఆర్థిక వెసలుబాటు చూసుకొని దశలవారీగా చెల్లిస్తామని తెలిపారు. విద్యార్థి సంఘాలు కళాశాలల్లో నిర్వహించే యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ కు సహకరిస్తామని అన్నారు. అపార్ ఐడితో అనుసంధానం ద్వారా విద్యార్థుల బస్ పాస్ ల జారీకి సులభతరమైన విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్రంలోని కళాశాలలు, యూనివర్సిటీల్లో రాజకీయ ప్రసంగాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు.

ఈసారి కళాశాలల్లో అడ్మిషన్లు ఆలస్యం కాకుండా తగుచర్యలు చేపడతామని అన్నారు. వచ్చే ఏడాది కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లకు సంబంధించిన షెడ్యూలును ఈ ఏడాదే ప్రకటిస్తామని, షెడ్యూలు ప్రకారమే సెట్‌ల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ యూనివర్సిటీల్లో మిగిలిన పోయిన సీట్లకు నేరుగా అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘ నేతలు కోరగా, బేసిక్ ఎగ్జామినేషన్ పాస్ కావాల్సిందేనని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో 4,300 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, న్యాయపరమైన చిక్కులను అధిగమించి సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థి యువజన సంఘాల జెఏసి మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చిన సమస్యల వివరాలిలావున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘ నాయకుల ప్రవేశాన్ని నిషేధిస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలి. డిగ్రీ ఆన్ లైన్ అడ్మిషన్లను రద్దుచేసి ఆఫ్ లైన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పేదవిద్యార్థులకు పిజి విద్యను దూరంచేసే జిఓ నెం. 77ని రద్దుచేయాలి. కామన్ పిజి సెట్ విధానాన్ని రద్దుచేసి ప్రతి యూనివర్సిటీకి ప్రత్యేకంగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించాలి. పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటును నిర్మించే జిఓ నెం.107, 108లను రద్దుచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి. గత ప్రభుత్వం మూసివేసిన 2వేలకు పైగా పాఠశాలలను పునఃప్రారంభించాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి. ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టళ్లలో సంభవిస్తున్న ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కమాటీ, వాచ్ మెన్ పోస్టులను భర్తీచేయాలి. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి. గత ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎపి విద్యార్థి యువజన సంఘాల జెఏసి నాయకులు విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో విఎంఆర్ డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవినాయుడు, కె.శివారెడ్డి, బి.నాజర్ జీ, జి.వాలరాజు (ఎఐఎస్ఎఫ్), కె.ప్రసన్న, పి.రామ్మోహన్ (ఎస్ఎఫ్ఐ), భాస్కర్, వినోద్ (పిడిఎస్ యు), వి.శ్రీనివాసరావు (ఎన్ఎస్ యుఐ), ఎల్.భానుసూరి (పిడిఎస్ఓ), జి.రామన్న, వై.రాము (డివైఎఫ్ఐ), పి.రాజేంద్రబాబు, యుగంధర్ (ఎఐవైఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

# కరువు రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం

- కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు
- కుప్పానికి పరిశ్రమల రాకతో  పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి
- ఉపాధి పొందడం కాదు..ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి
- 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

**అమరావతి, నవంబర్ 21(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కృష్ణా జలాలు తీసుకొచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారని అన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత అవసరమని, స్వయం ఉపాధి ద్వారా వారికి మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. 3వ రోజు కుప్పం నియజకవర్గం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత**

నడింపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో కలిసి కోలాటం ఆడారు. ఆపై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ...మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో చంద్రబాబు డ్వాక్రా స్థాపించారు. నేడు డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయికి ఎదిగారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. మన వల్ల ఏమీ కాదు అనే భావన నుంచి ముందు బయటకు రావాలి. ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. వాటి నుంచి నేర్చుకుని మందుకు నడవాలి. మహిళల్లో ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి అభినందనీయం. రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్ లో శిక్షణ ఇస్తున్నాం. నడింపల్లిలో 198 మందికి పింఛను అందుతోంది. టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. తల్లికి వందనం పథకం కింద 155 మంది లబ్ధి పొందుతున్నారు.  147 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందింది.

**దేశంలో ఏపీ నెంబర్ వన్‌గా నిలవాలి**

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశారు. చంద్రబాబు దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు తీరాయి. కుప్పంలో ప్రతి గ్రామం పచ్చగా ఉండాలన్నదే ఆయన కోరిక. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి. త్వరలో మరో 8 సంస్థలు రాబోతున్నాయి. గత ఐదేళ్లలో ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గంజాయిపై ఉక్కుపాదం మోపారు. మహిళల రక్షణ కల్పించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మేము ఎంత చేసినా కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేము. నేను నిజం



గెలవాలి యాత్ర చేసినప్పుడు టీడీపీ కార్యకర్తలు, కుప్పం ప్రజల ఎంతో సహకరించారు. అలాగే.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు తరపున నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు మీరు నాపై చూపిన అభిమానాన్ని  మర్చిపోలేను.

**కృష్ణమ్మకు జలహారతి**

తుమ్మిసి పెద్ద చెరువు దగ్గర జల హారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అంతకుముందు శాంతిపురం నుంచి తుమ్మిసి వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు.  భువనేశ్వరి ఆర్టీసీ బస్సు ఎక్కగానే ఆధార్ తప్పనిసరి అని మహిళా కండెక్టర్ చెప్పింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నావని మహిళా కండెక్టర్ ను భువనేశ్వరి అభినందించారు.





# సీఎం చంద్రబాబు నాయుడుతో కేవీఐబీ చైర్మన్ భేటీ

## ఖాదీ బోర్డు కార్యకలాపాలపై ముఖ్యమంత్రికి వివరణ -అమరావతిలో కేజీఎంవీకి ఐదెకరాల స్థలం కోరిన కె.కె. చౌదరి



చిట్వేల్, ఎల్లో సింగం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు (ఏపీ కేవీఐబీ) చైర్మన్ కె.కె. చౌదరి శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కె.కె. చౌదరి రాష్ట్ర ఖాదీ బోర్డు నుంచి ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పురోగతిని గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం నూతనంగా ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సీబీఎన్ విజన్ గ్రూప్స్'యొక్క కార్యక్రమ తీరు, లక్ష్యాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**-అమరావతిలో కేజీఎంవీ ఏర్పాటుకు వినతి**

రాష్ట్రంలో ఖాదీ గ్రామోద్యోగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, కీలకమైన నూతన ప్రతిపాదనను ఈ సందర్భంగా చైర్మన్ చౌదరి సీఎంకు సమర్పించారు. అమరావతి రాజధాని పరిధిలో ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయానికి (కేజీఎంవీ) 5.00 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు సమకూర్చి, అమరావతి కేంద్రంగా స్వయం ఉపాధి లక్ష్యంగా పనిచేసే అత్యాధునిక ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయాన్ని నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ఈ విద్యాలయం కేంద్ర బిందువుగా మారుతుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఖాదీ ఉత్పత్తులు, గ్రామీణ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు సమాచారం.

# మంత్రి లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే అఖిల ప్రియ



ఆళ్లగడ్డ, ( ఎల్లో సింగం ప్రతినిధి)

యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

ఆళ్లగడ్డ లోని శిల్పాలను ప్రమోట్ చేసేందుకు ప్లానింగ్ చేయడం జరిగింది అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్ వాల్స్ మరియు విద్యార్థులు పడుతున్న ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్ వాల్స్ మరియు విద్యార్థులు పడుతున్నఇబ్బందుల గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి రెప్రజెంటేషన్ ఇచ్చిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

# పార్వతీపురం మన్యం జిల్లాకి రాష్ట్ర ఎస్సీ కమిషన్ కే.ఎస్ జవహర్ రాక



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం మన్యం జిల్లాకి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ రావటం జరిగింది. కమిషన్ చైర్మన్ గార్కి ఎమ్మార్పీఎస్ మరియు ఎం.ఇ.ఎఫ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సాలువతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గొడబ ప్రభాకర్ రావు మరియు ఎం.ఈ.ఎఫ్ సభ్యులు మన్యం జిల్లా,పార్వతీపురం పట్టణంలో ఎస్సీ మాదిగ కమిటీ హాల్ మరియు స్టూడెంట్స్ చదువు కోవడానికి ఎస్సీ మాదిగ హాస్టల్ ని ఏర్పాటు చేయాలని, మరియు కొన్ని గ్రామాలలో 300 కుటుంబాలు దాటి ఉన్న గ్రామాలలో మాదిగ వారికి లిడ్ క్యాప్ (చెప్పులు తయారీ)ఏర్పాటు చేయాలని తద్వారా 35 సంవత్సరాలు దాటిన ఎస్సీ మాదిగలు చెప్పులు కుట్టే ట్రైనింగ్ ఇచ్చి చెప్పులు కొట్టి మిషన్ మరియు ఐడి కార్డులు అందజేసి వారికి చెప్పు కళాకారులు పెన్షన్లు అయ్యేటట్లుగా చేస్తారని వినతి పత్రం ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ గారికి , మన్యం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గొడబ ప్రభాకర్ మాదిగ (సీనియర్ జర్నలిస్ట్), గొడబ గుంప స్వామి మాదిగ, యన్. ప్రసాద్ మాదిగ, గొడవ రామారావు మాదిగ మరియు ఎం.ఈ.ఎఫ్ సభ్యులు కాగాన విజయ్ కుమార్ టీచర్, జయ ప్రకాష్ మాస్టర్, గంగరాజు టీచర్, కాగాన సాల్మన్ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎం ఇ ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు





- ●గజవాహనం రోజు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు.
- ●ఆలయంలోని వేదాశ్వీరచన మండపంలో వారికి వేదపండితులు ఆశీర్వదించి. తీర్థప్రసాదాలు అందజేసిన టిటిడి అధికారులు.

తిరుచానూరు, (ఎల్లో సింగం)

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న టీటీడీ. అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు ఘనస్వాగతం పలికిన అర్చకులు ,టీటీడీ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. పసుపు, కుంకుమ, పుష్పాలు, తామరపువ్వుతో కూడిన పట్టువస్త్రాలు సమర్పించి. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు. ఆలయంలోని మండపంలో ఎమ్మెల్యే దంపతులను వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేసిన టిటిడి అధికారులు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రెండవసారి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపిన ఎమ్మెల్యే . బ్రహ్మోత్సవాలలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడంతో పాటు గజ వాహనం సేవలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపిన ఎమ్మెల్యే దంపతులు. వాహన సేవలో భక్తులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే వాహన సేవలో భక్తులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే దంపతులు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ జలహారతిలో పాల్గొన్న ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి



రామకుప్పం నవంబర్ 21/వి లో సింగం

మండల కేంద్రంలోని విజలాపురం పంచాయితీ దగ్గరలో ఉన్న జల హారతి కార్యక్రమాన్ని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు కృష్ణాజల్లాలను కుప్పం తేవడం చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఈ యొక్క మహాకార్యాన్ని విజయపథంలో నడిపించిన ప్రతి ఒక్క కార్యకర్తకి కృతజ్ఞతా భావాన్ని తెలిపారు కృష్ణాజల్లాలు కుప్పం రావడం ఒక కల ఆకళ విజయం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం ప్రజలు ఎంతో ఆప్యాయత అభిమానం చూపిస్తున్నారని ఎంతో ఆనందం వ్యక్తం చేసినారు హంద్రీనీవా కాలువల ద్వారా నీరు రావడం వల్ల త్రాగునీటి సాగునీటి సమస్య ఎప్పటికీ ఉండదని ఆమె ఆనందం వ్యక్తం చేశారు హంద్రీనీవా కాలువ ద్వారా అనేక పారిశ్రామిక సంస్థలు అనేకంగా ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా తీర్చిదిద్దడమే నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం టిడిపి తోనే సాధ్యమని హామీ ఇచ్చారుడాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మండల అధ్యక్షుడు వెంకటరమణ ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి ఆనంద్ రెడ్డి మునుస్వామి రామ్మూర్తి ఎంపీపీ గురప్ప అల్లి శీను సుభాష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమంకూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు కూటమి




శృంగవరపుకోట,(ఎల్లో సింగం)

శృంగవరపుకోట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రంలో పాల్గొన్న విశాఖ ఎంపీ శ్రీ భరత్ స్థానిక ఎమ్మెల్యే కోళ్ల.లలితకుమారి డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ నాబార్డ్ నిధులతో అంచనా విలువ 90.00 లక్షలు తో శివరామరాజు పేట నకు తారు రోడ్డు పునః నిర్మాణం రంగారాయపురం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం ఎస్.కోట మండల కేంద్రంలో గల ఎంఈఓ ఆఫీస్ నందు ఎమ్ ఆర్ సి భవనం, ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణం శంకుస్థాపన చేసిన ఎం. పి శ్రీ భరత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక తప్పిదాలు వాళ్ళ అభివృద్ధి పనులు ఆగిపోయాయని వాటి అన్నిటిని యుద్ధ ప్రాతిపదికన కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపడుతుంది అని కొనియాడారు.గత ప్రభుత్వం అధికార దర్పంతో మాకు ఓటు వేయలేదు అంటూ కొన్ని గ్రామాల్లో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపడుతుంది అని కొనియాడారు.గత ప్రభుత్వం అధికార దర్పంతో మాకు ఓటు వేయలేదు అంటూ కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆపేయడం ఎంతవరకు సమంజసం కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆపేయడం ఎంతవరకు సమంజసంఅని అందుకే ప్రజలు ఆ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ రావు, టూరిజం బోర్డ్ మెంబర్ ఇందుకూరి సుధారాణి, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ●మత్స్యకారులు-ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక
- ●మత్స్య ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ●స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత...నీలి విప్లవం సాధించే మార్గం
- ●అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు
- ●మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, ఎల్లో సింగం

ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా గంగపుత్రులందరికీ రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గంగపుత్రుల జీవనోపాధి, వారి కుటుంబాల భద్రత కోసం కూటమి ప్రభుత్వం అచంచల కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు.సముద్రాలు, నదులు, చెరువులు లాంటి ప్రకృతి సంపదలపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న లక్షలాది కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తోంది. మత్స్య ఉత్పత్తిని అభివృద్ధి చేయడమే కాక, ఈ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, మత్స్యకారుల ఆదాయాన్ని పెంపొందించేందుకు, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత ఈ మూడు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టే చర్యల ద్వారానే నీలి విప్లవం నిజస్వరూపం దాల్చుతుంది. రాష్ట్రంలో ఆక్వా రంగం మరింత పురోగమించేలా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల పట్ల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం మాట నిలబెట్టుకుని, వేట నిషేధకాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10,000 భృతిని కూటమి ప్రభుత్వం రూ.20,000కు పెంచినట్లు తెలిపారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.259 కోట్ల ఆర్థిక లాభం కల్పించామని పేర్కొన్నారు. కేవలం వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం ఇవ్వడం మాత్రమే కాకుండా, వలసలు వెళ్లే మత్స్యకారులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీర్ఘ తీరరేఖ కలిగిన రాష్ట్రం కావడంతో తీరం అభివృద్ధి ద్వారా మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మత్స్య పరిశ్రమ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఆక్వా రంగానికి ఊతమిచ్చే విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. ఆక్వా రైతులకు విద్యుత్ టారిఫ్ తగ్గించి, రంగం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. తీవ్ర తుఫానులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ముందస్తు చర్యలు, హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసినట్లు తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఇందుకు అనుగుణంగా వ్యాపార అవకాశాల వృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని, తీర ప్రాంత ప్రజలు తమ పరిధిలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంపై శ్రద్ధవహించి, సామాజిక ఆర్థిక రంగాలలో ఉన్నతి సాధించాలని కోరారు. సముద్రమే జీవనోపాధిగా చేసుకున్న గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధి, భద్రత, ఆత్మగౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

## సన్న బియ్యం పంపిణి దేశ వ్యాప్తంగా సరఫరా పై ప్రధాన మంత్రికి డిమాండ్



బోడుప్పల్ మేడ్చల్ జిల్లా ఎల్లో సింగం ..

మన భారతదేశం లోని నిరుపేద లకి చౌక దరల దుకాణం ద్వారా నిత్య అవసరల షాప్ (కంట్రోల్ షాప్ )లో సన్న బియ్యం పంపిణి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది నేడు సామాన్య జన ము పెరిగి పోతున్న ధరల వల్ల నేడు హోటల్ లో ధరలు పెరగడం పై సెంట్రల్ గవర్నమెంట్ ప్రతి కుటుంబం కి 25,కేజీ ల సన్న బియ్యం తో పాటు నిత్య అవసరల దినుసులు తక్కువ ధర కు అందించాలని నేడు %స్టర్% వల్ల సెంట్రల్ గవర్నమెంట్ కి లక్షల కోట్ల ఆదాయం రావడం గతం లో శ్రీ నరేంద్ర మోడీ గారు మా కు అధికారం ఇవ్వండి? 6నెలల లోపున విదేశాల్లో నుండి నల్ల ధనం రప్పించి ప్రతి నిరుపేద కు 15లక్షల రూపాయలు నగదు జమ హామీ ని అఖిల పక్షం ప్రచారకార్యదర్శి గా సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బోడుప్పల్ బీసీ నాయకుడు గా ప్రధాన మంత్రి గారికి (%ఇ%)ద్వారా త్వరగా నల్ల ధనం నిరుపేద ల ఖాతాలో జమ పై ఏ%ఋతీవఅంతీు ఎశీఱ (ఇ%)ద్వారా విజ్ఞప్తి చేస్తూ బీసీ లకి 42%ం%రిజర్వేషన్ పై పార్లమెంట్ లొ బిల్లు పెట్టి ఆమోదం పై బీసీ ఐన ప్రధాన మంత్రి గారిని జాతీయ బీసీ సంఘము కార్యదర్శి గా డిమాండ్ చేస్తూ కంట్రోల్ షాపులో సన్న య్యం అందించిన రేవంత్ రెడ్డి ప్రజా పాలన కు పాలభిషేకం చేస్తూ దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిని పై సెంట్రల్ గవర్నమెంట్ ను డిమాండ్ చేస్తున్నాను నమస్కారం లతో జై ఇండియా జై జై హైదరాబాద్ మీ కొలిపాక శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బీసీ నాయకుడుబోడుప్పల్ మేడ్చల్ జిల్లా 7601044470ఏ%ఎశీ్రీఱజుఋఱు ఎంతీ (ఇ)

## గండికోట కోటను సందర్శించిన ఏపీ పీయూసీ కమిటీ సభ్యులు.

### పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించిన కమిటీ..



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు మండలం లో ఉన్న పురాతన గండికోట కోటను గురువారం సాయంత్రం ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి సందర్శించారు. విజయనగర కాలంలో గండికోటను 300 సంవత్సరాలు పెమ్మసాని రాజులు పరిపాలించిన ఎంతో భారత్ చారిత్రకత కలిగిన గండికోట కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించారు, ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు కమిటీ తెలిపారు. ఈ పర్యటనలో ప్రజా పద్దుల కమిటీ సభ్యులు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధిపై ఉన్నత స్థాయి సమీక్ష

### -ఖాదీ గ్రామోద్యోగ్‌పై స్పెషల్ సీఎస్ సిసోడియా దృష్టి - సీబీఎన్ విజన్ గ్రూప్స్‌పై చర్చ




చిట్వేల్, నవంబర్ 21 ఎల్లో సింగం ప్రతినిధి

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి, ఉద్యోగాల కల్పన కార్యక్రమాలపై ఆంధ్రప్రదేశ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ కమిషనర్ ఆర్.పి. సిసోడియా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.మంగళగిరి, ఎర్రబాలెంలో ఉన్న ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ (కేజీఎంవీ)కార్యాలయంలో ఏపీ ఖాదీ %ం% గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కె.కె. చౌదరి కలిసి ఆయన ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు.

-ముఖ్యాంశాలపై సమీక్ష

గ్రామీణ పరిశ్రమలను బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో పలు ముఖ్యాంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో ప్రధానంగా కింది అంశాలపై సమీక్ష జరిగింది స్వయం ఉపాధి కల్పన గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు.
సబ్సిడీ రుణాలు గ్రామీణ పరిశ్రమల కోసం అందించే సబ్సిడీ రుణాలు, లబ్ధిదారులకు వాటిని మరింత వేగంగా చేరవేయడంపై చర్చ.పీఎంఈజీపీ ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ అమలు తీరు, లక్ష్యాల సాధనపై సమీక్ష.సీబీఎన్ విజన్ గ్రూప్స్ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం (కేజీఎంవీ) ద్వారా నూతనంగా ప్రారంభించబోతున్న సీబీఎన్ విజన్ గ్రూప్స్ యొక్క కార్యక్రమాలపై, వాటి అమలు ప్రణాళికలపై ప్రత్యేకంగా చర్చించారు.

-అధికారుల భాగస్వామ్యం

ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సిసోడియాతో పాటు ఏపీ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు సీఈవో కట్టా సింహాచలం (ఐఏఎస్) పాల్గొన్నారు. అలాగే, ఏపీ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ (కేజీఎంవీ) ప్రిన్సిపాల్ మరియు ఎఫ్ఏ%ం%సీఏఓ రవి కుమార్, డిప్యూటీ డైరెక్టర్ వి. రమేష్ బాబుమరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొని క్షేత్రస్థాయి నివేదికలను సమర్పించారు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అధికారులు చైర్మన్‌కు హామీ ఇచ్చారు.

## మాజీ కేంద్రమంత్రి కావూరితో విప్ యార్లగడ్డ భేటీ



గన్నవరం, ఎల్లో సింగం

మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావును ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం పోరంకిలోని కావూరి నివాసానికి వెళ్లిన యార్లగడ్డ ఆయనతో భేటీ అయ్యారు. కుశల ప్రశ్నల అనంతరం కావూరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్తమాన రాజకీయ అంశాలపై ఇరువురు నాయకులు కొద్దిసేపు చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిని యార్లగడ్డ వివరించారు. తన శ్రేయోభిలాషి, మార్గదర్శకులు అయిన కావూరి సాంబశివరావుని కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్న ఎమ్మెల్యే వెంకట్రావ్ తన ఆత్మీయులైన కావూరి నిండు నూరేళ్ళ ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉండాలి

**●పీఎం సూర్య ఘర్ పథకం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించండి**

**●మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**

**●పీఎం సూర్య ఘర్, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లు, తృప్తి క్యాంటీన్ల పై సమీక్ష**

అనంతపురం ఎల్లో సింగం

అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కనిపించాలని మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా పీఎం సూర్య ఘర్, స్ట్రీట్ ఫుడ్స్, తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటి వరకు ఎంత మంది పీఎం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.. ఎంత మంది యూనిట్స్ ఏర్పాటు చేసుకున్నారన్నది ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గృహ వినియోగదారునికి ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దీని పై అందిస్తున్న సబ్సిడీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ద్వారా గృహానికి అవసరమైన విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వలన విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గుతాయన్నారు. అదనపు వాట్ ల సామార్థ్యంతో ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. అనంతపురం నగరంలో ఈ క్యాంటీన్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికల గురించి చర్చించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారన్నది తెలుసుకున్నా. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు...



## ఎస్డీఆర్ వరల్డ్ స్కూల్లో 11వ వార్షిక క్రీడోత్సవాలను

### ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల ( ఎల్లో సింగం ప్రతినిధి )

నంద్యాల... స్థానిక వెంకటేశ్వరపురం దగ్గర ఉన్న ఎస్డీఆర్ వరల్డ్ స్కూల్లో 2025%-%2026 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎస్డీఆర్ వరల్డ్ స్కూల్ చైర్మన్ కొండా రెడ్డి ఆధ్వర్యంలో 11వ వార్షిక క్రీడోత్సవాలు ఈ రోజు (నవంబర్ 21) తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎం.డి. ఫిరోజ్ , గెస్ట్ ఆఫ్ ఆనర్ గా మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు జి. రవి కృష్ణ , ఎస్.వి.ఆర్ కళాశాల చైర్మన్ వెంకట్రామిరెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు యోగా, కరాటే, పిరమిడ్స్, సంగీతం వంటి అనేక క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అన్ని ఆటలకు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చిన విధానం ఎంతో ప్రశంసనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఒకే వేదికపై ఇన్ని విభిన్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు అందుబాటులో ఉండటం అత్యంత అభినందనీయమని. విద్యార్థుల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం"



అని పేర్కొన్నారు.గెస్ట్ ఆఫ్ ఆనర్ ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు జి. రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఉత్సాహాన్ని మెచ్చి, వారికి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మద్దతుతో ఈ క్రీడోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, తల్లిదండ్రులను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహస్వామికి ముడుపుల పూజలు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



పార్వతీపురం మన్యం జిల్లాలో గల సీతానగరం మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామికి అర్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు ముడుపుల పూజలు, అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామికి ప్రీతికరమైన గురువారం స్వామివారిని దర్శించుకునేందుకు దూరప్రాంతాల నుంచి భక్తులు వేకువజామున పూజా సామాగ్రితో వచ్చి మధ్యాహ్నం రెండు గంటల వరకు క్యూలో ఉన్న అనంతరం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో లోకకళ్యాణార్థం పూజలు చేయిస్తున్నామని, ఎక్కువ సమయం పూజల్లో పాల్గొనే వారందరికీ ప్రసాదాలు వితరణ, భక్తులకు ఎటువంటి అవంతరాలు జరగకుండా ఉండేందుకు ముందుస్తుగా పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేసిన్నట్లు అర్చకుడు శ్రీనివాసాచార్యులు తెలిపారు....

## పోలీసు అధికారులతో హెచ్ఆర్పీసీఐ నేత భేటీ

### -రైల్వేకోడూరులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐలకు శుభాకాంక్షలు

చిట్వేల్, నవంబర్ 21 ఎల్లో సింగం ప్రతినిధి

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఇటీవల విధుల్లో చేరిన రూరల్ మరియు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లను (సీఐలు) హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్ఆర్పీసీఐ)ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. హెచ్ఆర్పీసీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ చైర్మన్ అందె వెంకటేష్ శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో రూరల్ సీఐ డి. శ్రీనివాసులు, అలాగే అర్బన్ సీఐ చంద్రశేఖర్ వేర్వేరుగా కలిశారు.

**-శాంతిభద్రతలపై చర్చ:**

ఈ సందర్భంగా అందె వెంకటేష్ మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి హెచ్ఆర్పీసీఐ తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మానవ హక్కుల పరిరక్షణ, మహిళల భద్రతకు సంబంధించి తాము చేపట్టే కార్యక్రమాలలో పోలీసుల భాగస్వామ్యం కోరారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐలు కూడా



హెచ్ఆర్పీసీఐ ప్రతినిధులుగా అందె వెంకటేష్‌ను గౌరవించి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించడానికి కృషి చేస్తామని నూతన సీఐలు తెలియజేశారు. ఈ మర్యాదపూర్వక కలయిక నియోజకవర్గంలో పోలీసు మరియు పౌర సమాజం మధ్య మంచి సమన్వయానికి దోహదపడుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఉపకరణాలతో పని సులభం

### విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఉపకరణాలతో పని సులభంగాను, వేగంగాను చేయవచ్చునని రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు అన్నారు. శుక్రవారం స్థానిక పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో శిక్షణ తీసుకుం టు న్న 40 మంది విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను రోటరీ క్లబ్ కార్యదర్శి ,ఐ టి ఐ సహాయక శిక్షణ అధికారి కె. శివకాంత్ 10 వేల రూపా యల తమ సొంత నిధులు వెచ్చించి సమ కూర్చిన ఉపకరణాలును (కాంబినేషన్ ప్లయిర్, వైర్ స్ట్రిప్పేర్,టెస్టర్స్, ఇన్సులేషన్ టే ప్స్, మొదలగునవి) పంపిణీ చేసే కార్యక్ర మాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా పాల్గొన్న రోటరీ జిల్లా అ ధ్యక్షులు జె సి రాజు మాట్లా డుతూ విద్యా ర్థులు సమయాన్ని సద్విని యోగం చేసుకుంటూ పారిశ్రామిక విద్యను క్రమశిక్షణతో అభ్యసించాలన్నారు. పారిశ్రా మిక శిక్షణ విద్యను అభ్యసించిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనం తరం రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు రోట రీ క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, ఎన్ అర్ ఐ సి ఈ ఓ రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు శ్రీనివాస న్, సిబ్బంది రాములప్పుడు,హరికృష్ణ, యు గంధర్ చేతుల మీదుగా ఉపకరణాలు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు...

### కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జెసి సేధు మాధవన్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. సేధుమాధవన్ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఆయన శుక్రవారం బొబ్బిలి, రామభద్రాపురం మండలాల్లో పర్యటించా రు. బొబ్బిలి మండలం మెట్టవలస, రామభ ద్రపురం మండలం రొంపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశా రు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలిం చారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు ఎం.శ్రీను, రఫీజాన్, పౌరసరఫ రాల శాఖ



డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి సాయి కృష్ణ, మండల వ్యవసాయాధికారులు ఎం. శ్యాంసుందర్, ఎ.శివ, ఇతర సిబ్బంది పాల్గొ న్నారు...

# దళితులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదు

**-దళితులకు న్యాయం చేసేలా సీఎం చంద్రబాబునాయుడు నాకు బాధ్యతలు అప్పగించారు**
**-పెదబొండపల్లి 24 మంది దళితులకు న్యాయం చేస్తాం**
**-రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
రాష్ట్రంలో ఎక్కడైనా దళితులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని, దళితులను ఇబ్బందులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్.జవహర్ అన్నారు. శు క్రవారం పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ముందుగా 24 మంది దళిత రైతులను ఆయన కలుసుకొని ఆక్రమణకు గురైన తమ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెదబొండపల్లి గ్రామానికి చెందిన 24 మంది దళిత రైతులు తమ భూములు ఆక్రమణకు గురయ్యాయని, మా భూములు మాకు ఇప్పించాలని తనకు అందిన పిర్యాధి మేరకు తాను పర్యటించాను అని అన్నారు.



ఈ మేరకు ఆక్రమణకు గురైన భూములను పరిశీలించడం జరిగిందని అన్నారు. సుమారు 24 మంది ఎస్సీ రైతులు ఈ గ్రామంలో సాగుచేసుకుంటున్న భూములను 2020లో గత వైసీపీ ప్రభుత్వంలో భయపెట్టి లాక్కున్నారని అన్నారు. 2020 వరకు లబ్ధిదారులైన దళితులకు న్యాయం చేస్తామని అన్నారు. ఆక్రమించిన వ్యక్తిని ప్రశ్నించగా ఈ భూమి తనదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో చూస్తే ప్రభుత్వ భూమని ఉందని, ఈ భూమిని ప్రభుత్వ రికార్డుల్లో చూస్తే ప్రభుత్వ భూమని ఉందని, ఈ భూమినిస్వాధీనం చేసుకోమని తహసీల్దార్ కు చెప్పామని, జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ విషయం పై విన్నవిస్తానని, 24 మంది దళిత రైతులకు న్యాయ సహాయం అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ భూములను పూర్తిగా విచారణ చేసి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. దళితులకు అన్యాయం జరిగిన చోట న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉంటారని అన్నారు. దళితులకు న్యాయం చేసేందుకు తనకు తనకు ఈ బాధ్యత అప్పగించారని, దళితులపై ఎటువంటి దాడులు జరిగినా ఉపేక్షించేది లేదని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు....

# కుల వివక్షత లేని జిల్లా ఏదైతే ఉందో అదే పార్వతీపురం మన్యం జిల్లా

## వినతుల సేకరణ కార్యక్రమంలో మాట్లాడిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్.జవహర్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
రాష్ట్రంలో నేను పదవి చేపట్టిన ఎనిమిది నెలల్లో కుల వివక్షత పై ఎటువంటి ఫిర్యాదులు రాలేదని, నా ఈ పదవీ కాలంలో ఇప్పటి వరకు కుల వ్యవస్థ లేని జిల్లా ఏదైతే ఉందో అదే పార్వతీపురం జిల్లా అని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ అన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటనలో భాగంగా పార్వతీపురం గిరిజన సమాఖ్య భవనంలో వినతుల సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు పలు సమస్యలపై అందించిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పదవి చేపట్టిన 84 లో ఇటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాబడని జిల్లా పార్వతీపురం మన్యం జిల్లా అని, నాకు గర్వంగా ఉందని అన్నారు. పార్వతీపురం మండలం పెద బొండపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులకు సంబంధించి భూముల ఆక్రమణ విషయంపై ఫిర్యాదు అందిందని, ఈ విషయంపై దళితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు



తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యా పరంగా, వైద్య పరంగా, వ్యవసాయపరంగా ఇతర అన్ని విధాలుగా దళితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దళితులకు ఎటువంటి సమస్యలు వచ్చినా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి తగు న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు.

# లింగాలపాడు గ్రామంలో ప్రజా దర్బార్ - ప్రజల సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
మండలం లింగాలపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను ఆమె నేరుగా అడిగి తెలుసుకుంటూ ప్రతి అంశాన్ని శ్రద్ధగా పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేస్తూ, నిర్లక్ష్యానికి తావు లేకుండా సమయానుకూలంగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు.మౌలిక వసతుల విషయంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆమె తెలియజేశారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే హౌసింగ్ 2.0 పథకం కింద మంజూరైన మార్కపూడి శాంతమ్మ కి మంజూరు పత్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేరుగా అందజేశారు.



ఈ సందర్భంగా లబ్ధిదారురాలిని అభినందిస్తూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా తమ సమస్యలకు పరిష్కారం లభిస్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తక్కెళ్ళపాడు గ్రామంలో కార్తిక పాడ్యమి వన సమారాధనలో - ప్రభుత్వ విప్

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
తక్కెళ్ళపాడు గ్రామంలో శుక్రవారం నాడు కార్తిక పాడ్యమి సందర్భంగా నిర్వహించిన వన సమారాధన భోజన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మహిళలు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన కార్తిక వన సమారాధన భోజనాలలో పాల్గొని, వారి సేవాభావాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు. కార్తిక మాసం ఆధ్యాత్మికతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యతను మరింత పటిష్టం చేస్తాయని ఆమె తెలిపారు.అదేవిధంగా మహిళల భాగస్వామ్యం, సమిష్టి కృషితో నిర్వహిస్తున్న ఈ వన సమారాధన కార్యక్రమం గ్రామ సంస్కృతి పరిరక్షణకు దోహదపడుతున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు,



స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 23 న విద్యాదాత శ్రీ గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గుంటూరు ఎల్లో సింగం
సంస్కృత భాషా పోషకులు, ఆయుర్వేద వైద్యాభిమానులు, మహాదాత కీర్తిశేషులు గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి మహెూత్సవాలను ఈనెల 23 వ తేదీ ఆదివారం ప్రకాశం జిల్లా నాగలుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామ శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల ప్రాంగణంలో వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక ధర్మకర్త గోరంట్ల




పెద్ద వీరయ్య, ఈవో వి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ (1972 - 2022) విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరుగుతుందని కళాశాల విద్యార్థి సంస్థ పూర్వ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. 1972 -73 నుంచి 1981- 82 వరకు భాషా ప్రవీణ, విద్యా ప్రవీణ, అప్పటి నుంచి బిఏ ఓఎల్ తెలుగు, సంస్కృత కోర్సులలో డిగ్రీ పూర్తిచేసిన వేలాదిమంది విద్యార్థులు దేశం నలుమూలా సంస్కృతాంధ్ర పండితులుగా ఉన్నత హెూదాలలో ఎంతగానో రాణిస్తున్నారని నిమ్మ రాజు తెలిపారు. ఇదే సందర్భంగా 2024 మెగా డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియమితులైన పూర్వ విద్యార్థులకు చిరు సత్కారం, పూర్వ విద్యార్థి నారాయణ బాలసుబ్రహ్మణ్యంచే అష్టావధానం, పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు జరుగుతాయని నిమ్మరాజు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదకరంగా విద్యుత్ లైన్...స్తంభం.

రాజాం వంగర.ఎల్లోసింగం
మండల పరిధి ఎం. సీతారాంపురం గ్రామం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న చాకలి చెరువు వద్ద విద్యుత్ లైన్, శిదిలమైన స్తంభం ప్రమాదకరంగా ఉంది. వంగర విద్యుత్ సబ్స్టేషన్



నుంచి ప్రధాన లైన్ ద్వారా సుమారు 10 గ్రామాలకు విద్యుత్తు సరఫరా జరుగుతోంది. దశాబ్దాల క్రితం ఏర్పాటు విద్యుత్తు స్తంభం శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు విద్యుత్తు లైన్ కు పిచ్చి మొక్కలు అలుముకున్నాయి. ఈ స్తంభం పక్క నుంచి పలు కులాలకు చెందిన ప్రజలు స్మశానవాటికలకు మృతదేహాలను తరలిస్తుంటారు. పంట పొలాలకు రైతులు ఈ స్థంభం పక్క నుంచి వెళ్లి వస్తుంటారు. విద్యుత్తు లైను, విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉండడంతో ఏ క్షణం ఏం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కొత్త స్థంభం ఏర్పాటు చేసి విద్యుత్ లైన్ సరి చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారత ఔన్నత్య గానము - రాజంపేట పార్లమెంట్ బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్

నందలూరు నవంబర్ 21,
(ఎల్లో సింగం ప్రతినిధి)
యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటులోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారతదేశ ఔన్నత్యం,అభివృద్ధి దిశ, ప్రపంచ శాంతి తత్వంపై రాజంపేట బీజేపీ పార్లమెంట్ అధ్యక్షులు



సాయి లోకేష్ ఆభిమానపూర్వకంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే దశాబ్దాల్లో వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న తీరు ప్రపంచ దేశాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ముఖ్యంగా వసుధైవ కుటుంబకం అనే భారతీయ సంస్కృత మూలసూత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ దేశాలు పరస్పరం శాంతి, సౌహార్దతతో ముందుకు సాగాలని ప్రధాని మోడీ విజన్ ఉందని తెలిపారు.ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తులలో ఒకటిగా ఎదిగి వాణిజ్యపరంగా,మానవతా పరంగా,అభివృద్ధి తత్వాల పరంగా ఇతర దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని వివరించారు.భారతదేశం భవిష్యత్తులో ప్రపంచ దేశాలన్నింటిలోనూ ప్రథమ స్థానాన్ని సాధించే శక్తి ఉన్నదని ధృవీకరించారు.అలాగే భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఉన్నదని, బీజేపీ ప్రభుత్వంలో అమలవుతున్న పలు అభివృద్ధి పథకాలు భారతదేశాన్ని వేగంగా పురోగమించే దిశగా నడిపిస్తున్నాయని వివరించారు.భారత్ ప్రపంచానికి ఇవ్వబోయే మార్గదర్శకత,శాంతి సందేశం, ఆర్థిక శక్తి,రాజకీయ స్థిరత్వం గురించి ఆయన చేసిన విశ్లేషణకు సభలో హాజరైనవారి ప్రశంసలు లభించాయి.

# పల్లగిరి గట్టు భవానీ శంకర దేవాలయంలో గౌరీ పాడ్యమి వేడుకలలో

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

మండలం లో పల్లగిరి గట్టు భవానీ శంకర దేవాలయంలో శుక్రవారం నాడు గౌరీ పాడ్యమి సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ పూజల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించిన అనంతరం భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ పూజల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కూడా హాజరైన భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గౌరీ పాడ్యమి పర్వదినం మహిళలకు ప్రత్యేకమైనదని, భక్తి, నమ్మకం, సంప్రదాయాలతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఆలయాల ద్వారా సాంస్కృతిక విలువలు తరతరాలకు అందుతున్నాయని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు. అలాగే భవానీ శంకర దేవాలయం పరిసర ప్రాంత భక్తుల ఆకాంక్షల మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, మహిళా భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అరవపల్లె గ్రంథాలయంలో 58వ వార్షికోత్సవాలు ఘనంగా ముగింపు

## "గ్రంథాలయం శబ్దం కాకుండా జ్ఞానాన్ని పలికే దేవాలయం

నందలూరు నవంబర్ 21, (ఎల్లో సింగం ప్రతినిధి)

అరవపల్లె గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మండల విద్యా శాఖ అధికారి అనంతకృష్ణ, నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గంగనపల్లి వెంకటరమణ, జ్ఞానదీప్తి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, గ్రంథాలయాధికారి శివశంకర్ రాజు, ఉపాధ్యాయుడు జి. కృపానందం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనం చిన్న వయస్సులోనే అలవాటు చేసుకుంటే జ్ఞానం పెంపొందుతుందని, దాని ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌ల వినియోగం కారణంగా విద్యార్థులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని,పుస్తక పఠనం మాత్రం జ్ఞానంతో పాటు మంచి ఆరోగ్యాన్ని, మంచి ఆలోచనలను అందిస్తుందని తెలిపారు. పుస్తకం ఒక మంచి స్నేహితుడని, గ్రంథాలయం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక నిఘంటువులా ఉంటుందని వారు అన్నారు. అజ్ఞానం చీకటి అయితే పుస్తకం వెలుగు అని పేర్కొంటూ పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు జ్ఞాన నేత్రాన్ని ఇస్తారని వారు గుర్తుచేశారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటూ



ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి జెడ్పీ హైస్కూల్, జ్ఞానదీప్తి హైస్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు గ్రంథాలయాధికారులు రవి శంకర్ రాజు,మాచుపల్లి రవి తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే : యార్లగడ్డ

గన్నవరం, నవంబర్ 21 :

గన్నవరం నియోజకవర్గంలోని మూడు మండలాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సిందేనని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజనపై కసరత్తు చేస్తున్న మంత్రుల కమిటీ శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావును తుది నిర్ణయం చెప్పాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ఎన్టీఆర్ జిల్లాలోనే ఉందని మిగిలిన మూడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని తాను ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు కమిటీకి తెలిపారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయని, అదేవిధంగా భౌగోళికంగా చూస్తే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు ఈ మూడు మండలాలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కు దూరంగా ఉండటంతో పాటు విజయవాడకు దగ్గరగా ఉన్నాయని, రాకపోకలకు సాగించేందుకు ఈ మూడు మండలాల ప్రజలకు విజయవాడ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం గన్నవరంలో ఉండటంతో గన్నవరం మండలాన్ని తప్పనిసరిగా ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సి ఉంటుందని, మిగిలిన రెండు మండలాలను కూడా ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే అన్ని రకాలుగా ప్రజలకు, అధికారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. ఇదే అంశంపై తాను



గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో ప్రత్యేక బృందంతో సర్వే చేయించి ప్రజల అభిప్రాయాలను సేకరించగా మెజార్టీ ప్రజలు ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని కోరడంతో ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు యార్లగడ్డ కమిటీకి స్పష్టం చేసారు. ఈ అంశంపై పునరాలోచనకు తావు లేదని నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందేనని మంత్రుల కమిటీ ని యార్లగడ్డ డిమాండ్ చేసారు. ఇది ఇలా ఉండగా ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణా జిల్లాలో ఉన్నందున కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరును, ప్రకాశం బ్యారేజీ (కృష్ణా బ్యారేజ) ఉన్నందున ఎన్టీఆర్ జిల్లాను కృష్ణా జిల్లాగా పేర్లను మార్పు చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ శాసనసభ కమిటీకి సూచించారు.

## నేడే సింగరేణిలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సింగరేణి భవన్ : సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు "డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చున్నారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుంది.

# కళ్యాణానికి ముస్తాబవుతున్న సింగరాయ పాలెం

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ముదినేపల్లి:ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::

కళ్యాణానికి ముస్తాబవుతున్న సింగరాయ పాలెం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ముదినేపల్లి మండలం సింగరాయ పాలెం లో స్వయంభుగా వెలసిన శ్రీ వల్లి,దేవసేనా,సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి కళ్యాణ మహోత్సవముల ఆహ్వాన శుభ పత్రిక ను ఆలయ కార్యనిర్వాహణాధికారి గంగా శ్రీదేవి ఆవిష్కరించారు. మీడియా ద్వారా స్వామివారి కల్యాణ మహోత్సవ నవాహ్నిక దీక్షా పూర్వకముగా పూజా కార్యక్రమాలు



అత్యంత వైభవోపేతంగా కార్యక్రమాలు జరుగుతాయని,కార్యక్రమ వివరాలను తెలియచేస్తూ 25112025 నుండి07122025 వరకు జరుగుతాయని,25వతేది ఉదయం09:30 నిముషాలకు అమ్మవార్లని పెళ్లి కుమార్తెలుగాను,స్వామివారిని పెళ్లికుమారుని గాను వేదమంత్రాలతో అలంకరిస్తారని,26112025వ తేదీ తెల్లవారుజామున 04:30నిముషాలనుండి భక్తులు స్వామీ వారి పుట్టలో పాలు పోసుకొని,మొక్కులు చెల్లించటానికి,వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని,రాత్రి 08:00గంటలకు స్వామివారి కళ్యాణం వేదమంత్రాలతో నిర్వహిస్తున్నామని,స్వామివారి కళ్యాణం లో పాల్గొనే భక్తులు 2,516-ముందుగా రుసుము చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు 29-12-25 రాత్రి రథోత్సవం,30-12-25న తెప్పోత్సవ కార్యక్రమం,01-12-25న ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తామని రుద్రాభిషేకం పూజలో పాల్గొనే భక్తులు 1516-రూపాయలు పాల్గొనాలని,మరియు సహస్ర లింగార్చన,లక్ష బిల్వార్చన,సాయంత్రం సహస్ర దీపాలంకరణ కార్యక్రమం,02,03 తేదీలలో శత కలశార్చన అభిషేకం లో పాల్గొనే భక్తులు 516-రూపాయలు చెల్లించిపాల్గొనాలని,04-12-25 న కుజ దోష పూజలు,పూర్ణాహుతి,ధ్వజారోహణ,05,06,వ తేదీలలో హరే రామ,హరే కృష్ణ నామ సంకీర్తన,07 వ తారీకు మహా అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి గంగా శ్రీదేవి తెలియచేసారు

# అవయవ దానం గొప్పది

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

అవయవ దానం ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ అని, అవయవ దానంకు దాతలు ముందుకు రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ ఆరోగ్య,



కుటుంబ సంక్షేమ స్టాండింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శుక్రవారం న్యూఢిల్లీలో పార్లమెంటు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మానవ అవయవాలు, కణజాల మార్పిడిపై చట్టాలు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల నివారణ, చికిత్స విషయాలపై వైద్య నిపుణులతో కలిసి చర్చించడం జరిగిందన్నారు. భారత దేశంలో అవయవ దానానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు, బలమైన చట్టాల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రయత్నాలు చర్యలు అభినందనీయం అన్నారు. దేశ వ్యాప్తంగా అవయవ దానం %-% ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ అంటూ ప్రచారం, అవగాహన చేద్దాం అని సమావేశంలో తీర్మానం చేశాం అన్నారు. అవయవ దానం కోసం దాతలు ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారికీ ప్రాణదానం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.



కదిరి (మదనపల్లి) ఎల్లో సింగం

శ్రీ కదిరి లక్ష్మీ నరసింహస్వామి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాజంపేట పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,రాష్ట్ర తెలుగు యువత నాయకులు సోలంకి హనుమంతరావు,కుందిరి శ్రీనివాసులు మరియు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు..

# గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా కక్షలు, కార్పణ్యాలే.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**●అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**●ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి సమస్యలు విన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**●మార్చి చివరి నాటికి టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే**

**●త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంకల ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం**

అనంతపురం ఎల్లో సింగం

గత ఐదేళ్ల వైసిపి పాలన కక్షలు, కార్పన్యాలతో సాగిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులతో కలిసి ప్రజలు, కార్యకర్తలు నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓప్పిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో టిడ్కో నిర్మాణాలు, పింఛన్లు, రేషన్ కార్డులు తొలగింపు, ప్రతి ఒక్కరితో ఓప్పిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో టిడ్కో నిర్మాణాలు, పింఛన్లు, రేషన్ కార్డులు తొలగింపు, వైసిపి నాయకులు తమ భూములు కబ్జా చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేశారని విమర్శలు చేశారు. 2014 నుంచి 19 వరకు ఎక్కడి వరకు నిర్మాణాలు ఉన్నాయో.. అక్కడికే పరిమితం చేశారన్నారు. వీటిపై రుణాలు తీసుకొని అప్పులు కూడా పెట్టి పోయారంటూ విమర్శలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మార్చి చివరి నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరులన్న కారణంతో 80 ఏళ్ల వృద్ధుల పింఛన్లు కూడా తొలగించారని... ఇలాంటి వాటినింటిని పరిశీలిస్తున్నామని.. త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. కొందరు వైసీపీ నాయకులు అమాయకుల కొందరు వైసీపీ నాయకులు అమాయకుల భూములను కబ్జాలు చేస్తున్నారని.. వీటి పై చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని గతంలో హామీ ఇచ్చామని.. త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందన్నారు. గత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోవడం వల్ల ఆర్థికంగా సమస్యలు ఉన్నాయని.. అందుకే కొన్ని హామీల అమలు ఆలస్యం జరుగుతొందన్నారు. కానీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాత్రం కచ్చితంగా నిర్మిస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా త్వరలోనే నిర్మాణం చేపడతామన్నారు. వర్షాల కారణంగా డంపింగ్ యార్డ్ లో చెత్త తరలింపు ఆలస్యమైందని.. ఈ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోందన్నారు. ఇక్కడ ఉన్న చెత్తనంతా పూర్తిగా తొలగించి ఒక పార్కు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. నగరంలో ఎప్పుడు లేని విధంగా రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, రంగాచారి, కడియాల కొండన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## కొత్తగూడెం. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి, వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ మరియు యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.యూనివర్సిటీ మొత్తం పరిశు భ్రత మరియు పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ,ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా,



ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్, నీటి వసతులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మీడియా ఏర్పాట్లు, వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి, సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే యార్లగడ్డ

ఉంగుటూరు,ఎల్లో సింగం

నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిలో చిన్నపాటి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపించి చట్ట పరిధిలో వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ..., ప్రజలు తమ సమస్యలను ప్రజా దర్బార్ లో అర్జీ రూపంలో అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తమ కార్యాలయ సిబ్బంది ఆన్లైన్ చేసి ప్రతి అర్జీకి నెంబర్ కేటాయిస్తారని ఎప్పటికప్పుడు అర్జీల స్థితిగతులను తెలుసుకుంటారని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి నాలుగు స్థానాల్లో ఉండటం సంతోషకరమన్నారు. ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ



చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, కోనేరు నాని, టిడిపి నాయకులు మేడేపల్లి రమ, అట్లూరి రవికిరణ్, గోగినేని విష్ణువర్ధన్, మరడ పాపారావు, ఈడ్పుగంటి కృష్ణమూర్తి, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, రాజమన్నార్, తుమ్మల లత, ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, తాసిల్దార్ విమల కుమారి, ఎంపీడీవో సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షేక్ హసీనా క్షమాబిక్ష కొరకు అంతర్జాతీయ ప్రభుత్వాలు భారత ప్రభుత్వంతో కలిసి కృషి చేయాలి

**– అంబాసిడర్ డా || ఆకుల సతీష్**

విజయవాడ ఎల్లో సింగం



బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి ప్రతిపక్ష నాయకురాలుగా దశాబ్దాలుగా కొనసాగి భారతదేశంలో బాటు ప్రపంచ దేశాలతో సంబంధాలు కలిగి ప్రపంచ నాయకులతో మంచి మహిళా నాయకురాలుగా కొన్నిఏడబడి అల్లరి మూకల సైనిక పరిపాలకుల కారణంగా గతంలో తన కుటుంబ సభ్యులను కూడా కోల్పోయి ప్రస్తుతం భారతదేశ ప్రభుత్వం కారణంగా ప్రాణాలు కాపాడబడి సైనిక ప్రభుత్వం చేత మరణ ఉరిశిక్ష విధింపబడిన 67 సంవత్సరముల వృద్ధ నాయకురాలు షేక్ హసీనా ఉరిశిక్షను రద్దు చేయించి ఆమె ఆమె కుటుంబ సభ్యుల ప్రాణాలను సంరక్షించడానికి అంతర్జాతీయ సమాజం ప్రపంచ మహిళా సంఘాలు భారత ప్రభుత్వంతో కలిసి తీవ్రంగా కృషి చేయాలని అంబాసిడర్ డా%శ్రీశ్రీ% ఆకుల సతీష్ అన్ని దేశాల అధ్యక్షులను ప్రధాన మంత్రులను డిమాండ్ చేశారు షేక్ హసీనా ఆమె కుటుంబంలో మరణించగా మిగిలిన వారి ప్రాణాలను గంట వ్యవధిలో మరణం నుండి కాపాడిన భారతదేశ నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్ అజిత్ దోవల్ వీరోచిత పోరాటాన్ని ప్రశంసించారు ఆకుల సతీష్ ప్రధాని మోడీ హెూం మంత్రి అమిత్ షా ఎన్ఐఏ చీఫ్ అజిత్ దోవల్ కృషివలనే సాహసం వలన షేక్ హసీనా కుటుంబ సభ్యులు ప్రాణాలతో సురక్షితంగా ఉన్నారని ఈ గొప్ప కార్యము కారణంగా వృద్ధుల పట్ల మహిళల పట్ల విదేశీ అతిధుల పట్ల భారత దేశ ప్రభుత్వానికి ప్రజానీకానికి మరి ముఖ్యంగా ఎన్ఐఏ అధికారి అజిత్ దోవల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెూంమంత్రి అమిత్ షా తదితర భారతదేశ రాజకీయ నాయకులకు ప్రభుత్వ అధికారులకు ఉన్న గౌరవ మర్యాదలు అతిధుల పట్ల ఉన్న గౌరవాన్ని ప్రపంచ దేశాలకు బాహాటంగా వెల్లడి పరిచయని ప్రతిపక్షాలు ఇస్లాం ఉగ్రవాదం అని విమర్శిస్తున్న బిజెపి నాయకులు హిందూ పెద్దలు షేక్ హసీనాకు ఆశ్రయం కల్పించడం కుటిల రాజకీయమని అదే బాంబు పేలుళ్లకు ప్రధాన కారణమని ఎన్ని విమర్శలు చేసినప్పటికీ మోడీ అమిత్ షా అజిత్ దోవల్ తదితరులు ప్రాణాలకు తెగించి సాహసోపేతంగా షేక్ హసీనా కుటుంబాన్ని కాపాడిన తీరు ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని మరింత కృషి చేసి ఆమె మరణశిక్షను రద్దు పరచి ఆమె కుటుంబాన్ని స్వేచ్ఛగా బతికేలా కృషి చేయాలని దీనికై ప్రపంచ దేశాలపై ఒత్తిడి తేవాలని ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సంఘాలు మహిళా సంఘాలు మైనారిటీ తదితర సంఘాలు భారతదేశానికి పూర్తిగా మద్దతు తెలపాలని అన్ని మతాల పెద్దలు వాటికన్ లోని పోప్ లియో 14 తదితరులు బంగ్లాదేశ్ ప్రభుత్వం పై బంగ్లాదేశ్ పై తీవ్ర వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మోడీ అమిత్ షా అజిత్ దోవల్ తదితరుల కృషిని పలు విధాల కొనియాడారు అంబాసిడర్ ఆకుల సతీష్

# ఒకనాడు పాడుబడ్డ భవనం నేడు పెద్దాపెరేషన్ చేసే పేదల ఆసుపత్రి

**-కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల సేవలు అమోఘం**

**-జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే , డి సి హెచ్ ఎస్ డా రవి బాబు ప్రత్యేక కృషి**



కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చర్ల మండలం. సంవత్సరాక క్రితం పాడుబడ్డ భవనం లాగా ఉన్న చర్ల ఆసుపత్రి నేడు అన్ని వసతులతో నీరుపేద వారికి సంజీవనిలా మారింది. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సహకారం, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక శ్రద్ధ, భద్రాచలం శాసన సభ్యులు డా తెల్లం వెంకటరావు సూచనలు వెరసి చర్ల ఆసుపత్రి పరిసర ప్రజలతో పాటు పక్కనున్న ఛతీస్ఘడ్ ప్రజల మన్ననలు సైతం పొందుతోంది.కేవలం ఒక సంవత్సర కాలంలో అంచలంచలుగా ఎదుగుతూ కేవలం ఎంబీబీఎస్,డెంటల్ డాక్టర్స్ తో నడిచిన ఆసుపత్రి నేడు నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్స్ తో సేవలు అందిస్తోంది. మారుమూల ప్రాంత మైనా నేపథ్యం లో ప్రత్యేక శ్రద్ధ వహించినా జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ఆసుపత్రి కి కావాల్సిన స్పెషలిస్ట్ వైద్యులు, మౌలిక సదుపాయాలు, డయాలిసిస్ సేవలు, పోస్ట్ మార్టమ్ సేవలు, సానిటేషన్ సేవలు, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, జనరేటర్ ఏర్పాటు కి జిల్లా మంత్రులు,స్థానిక శాసనసభ్యుల సమన్వయం తో ఏర్పాటు చేశారు. నాడు డయాలిసిస్ కోసం, ప్రసూతి సేవలు,కుటుంబ నియంత్రణ సేవలు, పోస్ట్ మార్టెం సేవల కోసం భద్రాచలం వరకు అరవై కిలోమీటర్లు ప్రయాణించినా రోగులు నేడు స్థానికంగానే సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం పదహారు మంది డయాలిసిస్ రోగులు చికిత్స పొందుతున్నారు.నేడు ఒక రోజే 3 పెద్దపరేషన్ లు జరిగాయి అంటేనే ఆసుపత్రి పట్ల ప్రజల నమ్మకం తెలుస్తుంది. ప్రస్తుతం పదహారు మంది డయాలిసిస్ రోగులు చికిత్స పొందుతున్నారు.నేడు ఒక రోజే 3 పెద్దపరేషన్ లు జరిగాయి అంటేనే ఆసుపత్రి పట్ల ప్రజల నమ్మకం తెలుస్తుంది. ప్రసూతి వైద్యురాలు శ్రావణి,పిల్లల వైద్యుడు రవి కుమార్, మత్తు డాక్టర్ శివ రామ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రామ్ ప్రసాద్ సమన్వయంతో ఆపరేషన్ కాగా రోగులు ఆపరేషన్ అనంతరం క్షేమంగా ఉన్నారు.పిల్లల వైద్య నిపుణులు కూడా అందుబాటులో ఉండడం నిన్న రాత్రి వనవాసి హాస్టల్ విద్యార్థులకు తీవ్ర గొంతునొప్పి,జ్వరం తో వచ్చిన పిల్లలను రాత్రి పూట కూడా చికిత్స చేయడం తో ఆసుపత్రి సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.10 కోట్ల తో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పనులు ప్రారంభమైన నేపథ్యం లో త్వరలోనే నూతన భవనం తో మరింత సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది.

# నేల మీద ఉన్న వారిని ఆదుకోండి, సృష్టి కర్త అయిన దైవం మిమ్మల్ని ఆదుకుంటాడు.

## జమాతే ఇస్లామి హింద్, రుద్రంపూర్, రామవరం శాఖ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్.ప్రతి సంవత్సరం చలికాలంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేసే వారమని, ఈ సంవత్సరం స్వేటర్స్ పంపిణీ చేస్తున్నామని అధ్యక్షులు మాజిద్ రబ్బానీ తెలియజేశారు.చమన్ బస్తీ లోని జ్యోతి, బుడిద గడ్డ లోని వృద్ధాశ్రమం లోని వృద్దులకు జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో. స్వెట్టర్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మానవ సేవ యే మాధవ సేవ" అని సమాజం లో ఉన్న పేదవారి అవసరాలు తీర్చే వారిని దైవం కరుణిస్తాడని అని అన్నారు.సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని మానవులంతా ఆయన దాసులే అని సహాయం చేసేటప్పుడు కుల మతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ మన్నాన్, షమీం, పర్వీన్ సుల్తానా, అయేషా, ఇఖ్రా, వృద్ధాశ్రమం



నిర్వాహకులు. పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ అభివృద్ధి మా లక్ష్యం-రుద్రంకోట కూటమి

వేలేరుపాడు ఏలూరు జిల్లా ఎల్లో సింగం

వేలేరుపాడు గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రుద్రం కోట కూటమి నాయకులు అయిన కొవ్వాల క్రాంతి కుమార్, అమరవరపు వెంకన్న, సారి బాబ్జి తెలిపారు. రుద్రం కోట గ్రామంలోని శుక్రవారం నాడు క్లాప్ మిత్రుల శిక్షణలో భాగంగా గ్రామంలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద ఎంపీడీవో శ్రీహరి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రుద్రంకోట కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రుద్రం కోట గ్రామం అభివృద్ధి చెందుతుందని దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గత రెండు నెలల క్రితం ఐ వీ ఆర్ ఎస్ కాల్స్ లోవెనుకబడి ఉన్నదని ఈ నెలలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. రుద్రం కోట గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు. గత పాలకుల పాలన వలన గ్రామ అభివృద్ధి కుంటుపడిందని ప్రస్తుతం గ్రామంలో అందరికీ కూడా గ్రామ అభివృద్ధి చెత్త సేకరణ దాని నుంచి వచ్చే ఆదాయ మార్గాలను వివరించడం జరిగింది. అదేవిధంగా



గ్రామంలో చెత్త సేకరణ చేస్తున్న క్లాప్ మిత్రులను శాలువలతో సన్మానించారు. అనంతరం గ్రామసభలో పాల్గొన్నటువంటి అధికారులు ప్రజా ప్రతినిధులు అక్కడే భోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగంపల్లి స్వర్ణలత ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ప్రజా దర్బార్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ

తిరుపతి (ఎల్లో సింగం)

శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు,సుగుణమ్మ ఆధ్వర్యంలో సుగుణమ్మ నివాసం వద్ద జరిగిన ప్రజా వేదిక కార్యక్రమానికి తిరుపతి లో ప్రజలు భారీగా తరలివచ్చి వారి సమస్య లు అర్జీ రూపం లో తెలపడం జరిగినది. మొత్తం 32 అర్జీలు రాగ వాటిలో ఇంటి స్థలాల కొరకు 06 అర్జీలు, పెన్షన్ కొరకు 18 ,రేషన్ కార్డ్స్ కొరకు 1 అర్జీలు, జాబ్ కొరకు 1, ట్రాఫిక్ సమస్యలు కొరకు 1, %వీ=ా% సమస్యకొరకు1అర్జీలు,ఎలక్ట్రికల్మ సమస్య 01 మరియు. జబ్బర్ లేఔట్ నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ రోడ్డు నందు రోడ్డుపై పాత కరెంటు స్తంభములో తొలగించవలనని అర్జీ రాగా(%ూూాణజూ , ూజు% ,) ఫోన్ చేసి ఈ సమస్యను పరిష్కరించవలెనని తెలపడంతో వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. అమీగోస్ అపార్ట్మెంట్ రోడ్డు నందు డ్రైనేజ్ వర్కు మరియు రోడ్డు రాకపోకులకు చాలా ఇబ్బందికరంగా ఉండడం వలన అర్జీ రావడంతో మున్సిపల్ ఎస్సీ తెలపడం జరిగింది. ఏ దేవరాజు అనే అతను తిరుమలలో బూత్ ఇంచార్జి గా ఉంటూన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారికి విన్నవించుకోవడం జరిగింది. రెడ్డి గొంతు నందు రోడ్డు వంతల మయంగా ఉండడం వలన రోడ్డు బాగు చేయాలని



కోరడం జరిగింది. కార్యక్రమానికి నగర పార్టీ ప్రెసిడెంట్ చినబాబు, రుద్రకోటి సధాశివమ్, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణా, దంపూరి భాస్కర్ యాదవ్ , మన్యం శ్రీనివాసులు, బిజీ కృష్ణ యాదవ్ ,రజని కాంత్ నాయుడు ,ఆముదాల తులసి ,ఆనంద్ యాదవ్,నాగరాజు,మూర్తీ రాయల్ ,బ్యాంక్ శాంతమ్మ , రేవతి , హేమావతి ,సూర్య కుమారి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ జితేశ్ వి.పాటేల్ ను సత్కరించిన

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో.సింగం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కు జాతీయ అవార్డు.! రాష్ట్రపతి చేతుల మీదగా ' జల శక్తి' అవార్డు అందుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జతేష్ వి పాటిల్ జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికై జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. జిల్లాలో ' జల శక్తి ' జన్ భాగి దారి 'కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు గాను ఆయన ఈ ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకున్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా ఈ అవార్డు ఢిల్లీలో గౌరవార్ధంగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు విభాగం. సౌత్ జోన్ నగదు బహుమతి. రూ .25 లక్షలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఈ అవార్డుకు ఆరు జిల్లాలను ఎంపిక చేయగా, వాటిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చోటు దక్కించుకోవడం విశేషం. జల సంరక్షణలో ప్రజల భాగ్యస్వామ్యాన్ని పెంచే దిశగా కలెక్టర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ జాతీయ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు, సత్తుపల్లి మరియు మణుగూరు న్యాయవాదులు అందరూ కలిసి కలెక్టర్ కి గౌరవార్ధంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ, సీనియర్ న్యాయవాదులు గణేష్ బాబు, రేపక వెంకటరత్నం, రమేష్ కుమార్ మక్కడ్, పలీవేల సాంబశివరావు, జియా ఉల్ హుసేన్, ఎర్రపాటి కృష్ణ, నంబూరి రామకృష్ణ, షామీర్ శరత్ ,రవి తేజ మహిళా న్యాయవాదులు జి.శాంత, అన్నపూర్ణ, ఆర్తి మక్కడ్ తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సి యం ఆర్ ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



వేలేరుపాడు ఏలూరు జిల్లా ఎల్లో సింగం

: వేలేరుపాడు మండలంలోని భూదేవిపేట గ్రామానికి చెందిన కర్నాటి సునీత అనే మహిళ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సి యం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవడం చేసుకోవడం జరిగింది. దానికి సంబంధించి శుక్రవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 40,000 వేల రూపాయల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుండి పేదలకు అండగా సి యం ఆర్ ఎఫ్ చెక్కు లు అందజేస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నది అని అన్నారు. అదేవిధంగా చెక్కు అందుకున్న కుటుంబ సభ్యులు కూటమి ప్రభుత్వనికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన నాయకులు దేవిరెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీ.హబ్‌ను సందర్శించిన డీఎంహెచ్వో తుకారం రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన టీ%-%హబ్‌ను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ వైద్య సిబ్బందికి సమయపాలనకు ప్రాముఖ్యత ఇవ్వాలని, రోగులకు రక్త పరీక్షల వివరాలు సమయానుసారంగా, పారదర్శకంగా అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్యశాల పరిసరాలను పరిశీలించి శుభ్రత, నిర్వహణ, సేవలపై తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి , డిపిఎంవో మోహన్ ఆర్ ఎం ఒ సీతారాం సూపర్డెంట్ రాధ క్రిష్ణ టీ హబ్ మేనేజర్ తేజావత్ రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో కదిలిన అధికార యంత్రాంగం

## అధికారులకు రైతుల సమస్యలు వివరించిన గణేశుల ఆదినారాయణ



వేలేరుపాడు ఏలూరు జిల్లా ఎల్లో సింగం

వేలేరుపాడు మండలంలో కమ్మరిగూడెం గ్రామానికి చెందిన రైతులు గత ఆదివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని కలిసి వరి పంట దిగుబడి పై ఆయన దృష్టికీ తీసుకువెళ్ళారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెంటనే స్పందించి సంబధిత అధికారులకు సమాచారం తెలపగ శుక్రవారం ఏపీ సీడ్ అధికారులు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు రైతులను కలిసి పొలాల్లోని శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వేలేరుపాడు ఏపీ సీడ్ అధికారులు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు రైతులను కలిసి పొలాల్లోని శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ సంబధిత అధికారులతో కలిసి రైతుల సమస్యలను వివరించడం జరిగింది. ఏపీ సీడ్ అధికారులు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు రైతులను కలిసి పొలాల్లోని శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశు ల ఆదినారాయణ సంబధిత అధికారులతో కలిసి రైతుల సమస్యలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొట్ల మోహన్ దొర సోషల్ మీడియా ఇన్చార్జి క్రాంతి కుమార్, కుంజ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఆలయంలో ముగిసిన కార్తీకమాస శివచతుస్సప్తాహ భజనలు



శ్రీశైలం టెంపుల్ నవంబర్ 21 (ఎల్లా సింగం ప్రతినిధి )

లోకకల్యాణం కోసం దేవస్థానం కార్తీకమాసమ౦ నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు మార్గశిర శుద్ధ పాడ్యమి అయిన ఈ రోజు 21.11.2025తో ముగిసాయి. కార్తీక శుద్ధపాడ్యమి 22.10.2025 రోజున ప్రారంభించబడిన ఈ భజన కార్యక్రమంలో కార్తీక మాసమ ంకూడా నిరంతరంగా రేయింబవళ్ళు అఖండ శివపంచాక్షరి నామభజనను చేయడం జరిగింది. కాగా ఈ భజనలలో కర్నూలు జిల్లాకు చెందిన మూడు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు అవకాశం కల్పించబడింది. శ్రీ గురునిమిషాంబదేవి భజన మండలి, కర్నూలు 22.10.2025 నుండి 27.10.2025 వరకు శ్రీ లక్ష్మీచెన్నకేశవ నాటక కళాభజన మండలి, కర్నూలు 27.10.2025 నుండి 01.11.2025 వరకు,శ్రీ గంగాభవాని సమేత కేదారేశ్వర స్వామి దేవస్థానం కమిటీ, కర్నూలు 01.11.2025 నుండి 06.11.2025 వరకు శ్రీ మౌళీ బసవేశ్వర భజన సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ జిల్లా 06.11.2025 నుండి 11.11.2025 వరకు), శ్రీ మల్లికార్జున భజన మండలి, సుంకేశ్వరహాల్, రాయచూర్ జిల్లా, కర్ణాటక 11.11.2025 నుండి 16.11.2025 వరకు శ్రీ ప్రభులింగ సేవా సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ 16.11.2025 నుండి 21.11.2025 వరకు, వారు భజనలను చేయడం జరిగింది. కాగా ఈ నాటి ముగింపు కార్యక్రమ%శీ%లో అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు కృతజ్ఞతలు తెలిపిన

## నాగవంశం కుల పెద్దలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నాగవంశం సామాజిక వర్గానికి చెందిన హనుమంతు శంకర్రావుకు నాగవంశం కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గా నియామకానికి సహకరించినందున నాగవంశం కుల పెద్దలు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ గా పదవి చేపట్టిన శంకర్రావుతో పాటు కుల పెద్దలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ను మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. ఈ సందర్భంగా నాగవంశం కుల పెద్దలు మాట్లాడుతూ మా కులంలో ఒక వ్యక్తికి ఇంతటి ఉన్నతమైన పదవి కల్పించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం నూతనంగా నియమితులైన నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ శంకర్రావును ఎమ్మెల్యే విజయ్ చంద్ర శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని అధిష్టానం గుర్తించి సముచిత స్థానాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాగవంశం కుల పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు...

# వైద్య సేవలు అందుతున్న తీరుపై పరిశీలన

## ప్రజారోగ్యం దృష్ట్యా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ఉండాలి: ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ప్రజారోగ్యం దృష్ట్యా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. కుమ్మరిగుంట,చినకేర్జిల, పెదఖేర్జిల గ్రామాల్లో శుక్రవారం సందర్శించి వైద్య సేవలు అందుతున్న తీరుపై పరిశీలించారు. సంచార చికిత్సా శిబిరాన్ని సందర్శించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ప్రతీ నెలా ఏ మేరకు మెరుగు పడుతుందనీ ఆరోగ్య పరీక్షల నివేదికలు తనిఖీ చేశారు. వారితో మాట్లాడి జీవన శైలి, ఆహార నియమావళి పై తెలుసుకొని తగు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ హాస్టల్ సందర్శించి అక్కడ పరిసరాలు,టాయిలెట్ల శుభ్రత్తపై పరిశీలించారు.సిక్ రూమ్ లో విద్యార్థితో మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు.విద్యార్థులకు మెరుగైన ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. హెల్త్ వెల్నెస్ కేంద్రంలో రికార్డులు, మందుల లభ్యతపై తనిఖీ చేశారు. ఎన్సిడి,ఆర్బి.ఎస్.కె,లేప్రసీ, శాన్స్ సర్వేలపై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు.డ్రైడే నిర్వహణ పై ఆరా తీశారు.వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో సందర్శిస్తూ సకాలంలో రోగాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి. దేవేంద్ర, సూపర్వైజర్స్ వాసుదేవరావు,నిర్మల,సర్పంచ్ లక్ష్మణరావు,హెచ్ఎమ్ గణపతి,వార్డెన్ సుదర్శన్,వైద్య సిబ్బంది అనిల్,వాణి,నారాయణమ్మ, విజయకుమారి,104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్ 35 వినతులు



సీతంపేట నవంబర్21(ఎల్లోసింగం)

ఐటీడీఏ ఎస్సార్ శంకరం సమావేశ మందిరంలోప్రతి శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించే ప్రజాగ్రీవెన్స్ కు 35 వినతులు వచ్చినట్లు ఇంచార్జ్వెంకట గణేష్ తెలిపారు. భామినిమండలం చింతలగూడ గ్రామానికి చెందినఊయక బుచ్చిబాబు పవర్ టిల్లర్ మంజూరుచేయాలని కొత్తూరు మండలం చీపురుపల్లిగ్రామానికి చెందిన సవర రవికుమార్ మేకల లోన్మంజూరు చేయాలని సీతంపేట మండలంవెంకటిగూడ గ్రామానికి చెందిన గిరిబాబు పౌల్ట్రీయూనిట్ మంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు. సీమండలంచీడిమానుగూడ గ్రామానికి చెందిన సవరసింహాచలం టాటా మ్యాజిక్ వాహనం మంజూరుచేయాలని. రామానగరం గ్రామానికి చెందినకోటేశ్వరరావు ఆటో లోన్ మంజూరు చేయాలనివినతిపత్రం సమర్పించారు. కిల్లాడ గ్రామానికిచెందిన బాలచంద్ర నాటు కోళ్ల ఫారం మంజూరుచేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో డీడీ అన్నదొర డిప్యూటీ డీఈవోరామ్మోహనరావు, ఐటీడీఏ ఉప వైద్యాధికారిడాక్టర్ విజయ పార్వతి. ఉపాధి హామీ ఏపిడిశ్రీహరిరావు, డీపీయం రమణ, తదితరులుపాల్గొన్నారు.

# జోగింపేట బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం జోగింపేట బాలుర గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను, డార్మెటరీ, మరుగుదొడ్లు పరిశీలించారు. అలాగే విద్యార్థులు ఉంటున్న వసతి గదులను, తరగతి గదులను, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పెడుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారికి కల్పిస్తున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. అలాగే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, ఎప్పటికప్పుడు వైద్య తనిఖీలు చేయించాలని సంబంధిత ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని అన్నారు.

# గిరిజనులకు రగ్గులు కిట్లు పంపిణీ



సీతంపేట నవంబర్21(ఎల్లోసింగం)

సీతంపేట మండలంలోని దారపాడు పంచాయతీ పరిది బూర్జగూడ దారపాడు గ్రామాల్లో గిరిజనులకు శుక్రవారంగూంజి హైదరాబాద్ మహిళా సోసైటి ఆధ్వర్యాన రగ్గులు కిట్లు పంపిణీ చేశారు. సోసైటి సభ్యులు కలిసి సుమారుగా69 కుటుంబాలకు ఉన్నితో కూడిన రగ్గులు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పద్మా మాట్లాడుతూ, చలికాలంలో ప్రతీ ఒక్కరు ఈ రగ్గులు కిట్లును ఉపయోగించి చలి నుంచి రక్షణ పొంధాలని కోరారు. ఈ గ్రామాల్లో ఉన్న ప్రజలకు విద్య, ఆరోగ్యం అవసరాల నిమిత్తం గూంజి హైదరాబాద్ మహిళా సోసైటి సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిడ్డిక స్వామి నాయుడు బిడ్డిక సుబ్బారావు నిమ్మక దండాసి గిరిజనులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష కేంద్రం ప్రారంభోత్సవం



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నూతనంగా నిర్మించిన జిల్లా భూసార పరీక్ష కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవశ్యకతను మంత్రులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ గుమ్మడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.%ా

# గన్నవరం నియోజకవర్గంలో పిఆర్ కె ఫౌండేషన్ మరో ముందడుగు

## పేదలకు ఆర్థిక సహాయంలో దూసుకుపోతున్న ఫౌండేషన్



**బాపులపాడు, ఎల్లో సింగం**

: కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలుస్తూ పిఆర్ కె ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తోంది. బాపులపాడు మండలం, దంటగుంట్ల గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి టిఫిన్ బండిని పంపిణీ చేశారు. పి ఆర్ కే ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యజ్జవరపు శ్రీనివాసరావు, చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఈ టిఫిన్ బండిని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త రెడ్డి క్రాంతి కుమారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా జీవనోపాధి కల్పించాలని పిఆర్ కె ఫౌండేషన్ దృష్టికి వెళ్ళింది. దీనిపై వెంటనే స్పందించిన చైర్మన్ పారా రామకృష్ణ, ఆమె వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఈ టిఫిన్ బండిని ఉచితంగా అందజేశారు. క్రాంతి కుమారికి ఈ ఆర్థిక సహాయం ఒక భరోసాగా నిలిచింది. ఈ కార్యక్రమానికి దంటగుంట్ల గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యంగా, మామిడి చలపతిరావు, వైస్ సర్పంచ్ పల్లి రవిబాబు, చలమల ఫణీంద్ర కుమార్, పి రాంబాబు, శివ శంకర్, యలమంచిలి శ్రీరామ్ మూర్తి, తుమ్మల ఉదయ్, నాగళ్ళ సతీష్, వీరమాచినేని హరికృష్ణ, విష్ణు మోహన్, కొల్లి చంద్రశేఖర్ (బుజ్జి), పిన్నమనేని రమేష్, మరియు గంట మురళి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఫౌండేషన్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలను స్థానిక నాయకులు, ప్రజలు అభినందించారు.

# ఒక్క అట్రాసిటీ కూడా నమోదు కాని జిల్లాగా పార్వతీపురం

## జిల్లా, అధికార యంత్రాంగానికి అభినందనలు - రాష్ట్ర ఎస్.సి.కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ వెల్లడి




**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

2025 జనవరి 1 నుంచి నవంబర్ వరకు ఒక్క అట్రాసిటీ కేసు కూడా నమోదు కాని జిల్లాగా పార్వతీపురం ఉండటం గర్వకారణమని రాష్ట్ర ఎస్.సి. కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం, అధికారులు ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియాను అభినందిస్తున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసులపై జిల్లా అధికారులతో కమిషన్ చైర్మన్ సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ప్రత్యేకంగా ఎస్సీ కమిషన్ పర్యటన చేసిందని అన్నారు. ఇక్కడ సమర్థులైనటువంటి అధికారులు ఉన్నారని, ఒక్క అట్రాసిటీ కేసు లేకపోవడమే ఇందుకు నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాస్తవాలను వెలుగులోకి తీసే సమయంలో మీ దృష్టికి ఏదైనా అట్రాసిటీ కేసు వస్తే, వాటిని తమకు తెలియజేయాలని, వాటిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రోజు పెదబండపల్లి గ్రామాన్ని సందర్శించామని, దాదాపు 24 మంది దళిత రైతులకు సంబంధించినటువంటి భూమికి ఎటువంటి డాక్యుమెంట్లు లేనప్పటికీ యజమానులుగా చెప్పుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. దానిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ నివసించే దళితులకు న్యాయ సహాయం అందించాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. జిల్లాలో ఇతరసమస్యలు చాలా తక్కువగా ఉన్నాయని, జిల్లాలో సమగ్రంగా అన్ని శాఖలు ప్రతి లబ్ధిదారుడి ఎంపికలో దళితులకు సంబంధించిన 15 శాతం రిజర్వేషన్ని అమలుచేస్తున్నట్లు చెప్పారు. దళితులకు సంక్షేమం, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో 15 శాతం రిజర్వేషన్ పక్కాగా అమలుచేయమని ఆదేశించడం జరిగిందని అన్నారు. ఇటీవల జీవో నెంబర్ 19 వచ్చిందని, దాన్ని అనుసరించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియ జేసినట్లు పేర్కొన్నారు. దానిపై కలెక్టర్ కూడా ప్రత్యేకంగా మళ్ళీ ఇంకోసారి అధికారులతో మాట్లాడి అవసరమైన మార్గనిర్దేశకత్వాన్ని ఇస్తారని అన్నారు. అలాగే జిల్లాలో రైతాంగానికి సంబంధించి వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదలకు సంబంధించి, బోర్ వెల్స్ కు సంబంధించి చిన్న సమస్యలు ఉన్నాయని, వాటిపై ఆయా అధికారులతో సమీక్షించి తక్షణమే పరిష్కరించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా స్మశాన భూమికి సంబంధించినటువంటి రిపోర్ట్ని నేను ఇక్కడ చూశానని, దాదాపుగా 97 శాతం దళితులకు ఇక్కడ స్మశాన భూమి ఉందని, మిగిలిన 3 శాతం భూమిని సేకరించి స్మశాన భూములు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వసతి గృహాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని అధికారులను కోరినట్లు చెప్పారు. హాస్టల్ పిల్లలకు విద్య ద్వారా వివక్షత లేకుండా చేయడం అనేది కమిషన్ ప్రథమ దృష్టిగా మేము తీసుకున్నట్లు తెలిపారు. వివక్షత లేని విద్యను అందించాలంటే పాఠశాల స్థాయిలోనే దాన్ని రూపుమాపాలని అన్నారు. అలాగే వారికి సకల సౌకర్యాలు అందాలని, వాటిని పరిశీలిస్తామని అన్నారు. మీ దృష్టికి వచ్చినటువంటి సమస్యలు ఉంటే వాటిని తెలియజేయాలని, వాటిని కూడా నేను పిటిషన్గా తీసుకొని, సంబంధిత అధికారుల్ని తగు చర్యల కోసం ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని చైర్మన్ వివరించారు.

# ఇంజనీరింగ్ అధికారులతో పురపాలక కమిషనర్ సమీక్ష

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పురపాలక సంఘ కార్యాలయంలో ఇంజనీ రింగ్ అధికారులు మరియు సిబ్బందితో ఇంజనీరింగ్ పనులపై పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం లో 15 వ ఆర్థిక సంఘ నిధులు కింద చేపట్టిన పను లను వెంటనే పూర్తిచేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఆదేశించారు.ప్రతి రోజు ఆయా వార్డు సచివాలయ పరిధిలో మంచి నీటినీ సరఫరా చేయు సమయంలో నిర్ధారీత క్లోరినేషన్ చేసి ప్రజలకు తాగునీరు అందించాలని మరియు ఆయా వార్డు లలో సంబంధిత సెక్రటరీ లు వీధి దీపాలను పర్య వేక్షణ చూడాలని వార్డు ఎమినిటీ సెక్రటరీల కు ఆదేశించారు. మరియు వార్డులో జరుగు తున్న రోడ్డు మరియు డ్రైన్ ల యొక్క పను లను వార్డు ఎమినిటీ సెక్రటరీ లు దగ్గర ఉండి పర్యవేక్షించాలని కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



కిరణ్ కుమార్ , పురపాలక అసిస్టెంట్ ఇంజనీర్ లు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది , సచి వాలయ ఎమినిటీ సెక్రటరీ ల సిబ్బంది పాల్గొన్నారు...

# పోలి పాడ్యమి స్నానాలు

## భక్తులతో పోటెత్తిన భైరవసాగరం

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

బొబ్బిలి పట్టణంలో ఉన్న స్థానిక భైరవ సాగరంలో శుక్రవారం తెల్లవారు జాము నుండి భక్తులు పోలి పాడ్యమి భక్తులు పోలి పాడ్యమిసందర్భంగా అధిక సంఖ్యలో హాజరై స్నానాలు ఆచరించారు. అరటి తెప్పలలో నెయ్యి దీపాలు వెలిగించి నీటిలో వదిలారు.అరటి తెప్పలలో నెయ్యి దీపాలు వెలిగించి నీటిలో వదిలారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి దర్శించుకున్నారు .అనంతరం బ్రాహ్మణులకు స్వయం పాకాలు అందజేశారు...



# పార్కు పనులను పర్యవేక్షణ



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

బొబ్బిలి పట్టణంలో రాణీ మల్లమ్మదేవి పార్కు వద్ద ఏర్పాటు చేస్తున్న ఐ లవ్ బొబ్బిలి థీమ్ వద్ద జరుగుతున్న పనులను పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు శనివారం స్వయంగా పర్యవేక్షణ చేశారు. అక్కడ జరుగుతున్న పనులలో ఇంజనీరింగ్ అధికారులకు ఆయన కొన్ని సూచనలు తెలియజేశారు.అలాగే రాణీ మల్లమ్మదేవి పార్కు నందు గల పుర ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్ ను పరిశీ లించారు. సదరు చెరువులో ఉన్న అనవస ర మొక్కలను వెంటనే తొలగించి చెరువు లోని ఎటువంటి వ్యర్థాలు లేకుండా శుభ్రం చేయించాలని మరియు సదరు వాకింగ్ ట్రాక్ ను లెవలింగ్ చేసి పుర ప్రజలు వాకింగ్ చేయుటకు ఎటువంటి ఇబ్బందులు లేకుం డా చర్యలు చేపట్టాలని సూచించారు, సద రు పనిని అత్యవసరంగా పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోకి తీసుకురావాలని ఇం జనీరింగ్ అధికారులకు చైర్మన్ రాంబార్కి శరత్ బాబు ఆదేశించారు.మరియు సదరు పార్కు లోపల గ్రీనరీ పెంపొందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మరియు పా ర్కు ను అత్యంత సుందరంగా ఆకర్ష ణీయం గా తీర్చిదిద్దాలని చైర్మన్ సూచించారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ ఎల్. రామలక్ష్మి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇం జనీర్ కిరణ్ కుమార్, పురపాలక అసిస్టెంట్ ఇంజనీర్ లు ఏఎస్ కోటేశ్వరరావు మరియు వి వి ఎస్ ఎన్ ఈశ్వర గుప్తా మరియు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు



**తిరుపతి (ఎల్లో సింగం)**

శుక్రవారం తిరుపతికి విచ్చేసిన ద్రౌపతి ముర్మ స్వాగతం పలకడానికి విచ్చేసిన హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి ఎయిర్పోర్ట్ నందు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు 48వ కార్పొరేటర్ అన్నా అనిత కొర్లగుంట ముని జనసేన రాజేష్ కలవడం జరిగింది.

# సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్..



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పురపాలక సంఘ పరిధిలో గల వివిధ సచివాలయాలను పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు.ఆకస్మిక తనిఖీలలో భాగంగా కోరా డ వీధి, మరియు రావు వారి వీధి సచివాల యములను సందర్శించారు. ఈ సందర్శన లో పురమిత్ర అప్లికేషన్ ఇన్స్టాలేషన్ స్టేట స్, కొళాయి పన్నులు వసూళ్ళు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అంశాలపై సమగ్రంగా పుర ప్రజలకు తెలియజేయాలని సచివాలయ సెక్రటరీలకు పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు. మరియు సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని కమిషనర్ సూచించారు...